క్లుప్తంగా

మహా శివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

భీమవరం అర్బన్: మండలంలోని యనమదుర్రు గ్రామంలో పార్వతి సమేత శక్తీశ్వర స్వామి ఆలయం, దిరుసుమర్రులో గంగా భ్రమరాంభ రామలింగేశ్వరస్వామి ఆలయాల వద్ద మహాశివరాత్రిని పురస్కరించుకుని చలువ పందిళ్లు, బారికేడ్లు ఏర్పాటుచేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశామని ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సెలవు ప్రకటించాలి

పాలకోడేరు: ఫిబ్రవరి 27వ తేదీన జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు సెలవు ప్రకటించాలని యూటీఎఫ్ పశ్చిమగోదావరి జిల్లా కమిటీ కోరింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సీహెచ్ నాగరాణికి జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణకు వినతి పత్రాన్ని అందించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీఎస్ విజయరామరాజు, ప్రధాన కార్యదర్శి ఏకేవీరామభద్రం, గౌరవాధ్యక్షుడు సీహెచ్ పట్టాభి రామయ్య, కోశాధికారి పి.క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు రెన్యువల్ చేయించుకోవాలి

పాలకోడేరు: జిల్లాలోని రేషన్ డీలర్లు ఈ నెల 28వ తేదీ లోపు తమ ఆథరైజేషన్‌లను రెన్యువల్ చేయించుకోవాలని అసిస్టెంట్ సప్లై ఆఫీసర్ రవిశంకర్ పేర్కొన్నారు. మంగళవారం నాడు ఆయన తన కార్యాలయంలో జిల్లాలోని మండల అధ్యక్ష కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం పక్కదారి పట్టడంపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. క్షేత్రస్థాయి నుంచి విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని తమకు ఆదేశాలు ఉన్నాయన్నారు. అందువలన రేషన్ షాపులను జాగ్రత్తగా నిర్వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు శిరం నాగార్జున, జిల్లా కార్యదర్శి మద్దీ సుబ్బయ్య, డివిజన్ అధ్యక్షుడు దొంగ కృష్ణ పాల్గొన్నారు.

పంటకాలువలో గుర్రపుడెక్క తొలగింపు

భీమవరం అర్బన్: మండలంలోని రాయలం, కొమరాడ, అనాకోడేరు గ్రామాల మీదుగా వెళ్లే అనాకోడేరు పంటకాలువలో నీటి సంఘం అధ్యక్షుడు గంజాల నాయుడుస్వామి గుర్రపుడెక్క పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే అంజిబాబు ఆదేశాలు మేరకు గుర్రపు డెక్క, పూడిక తొలగింపు పనులు వేగవంతం చేసి రైతులకు సాగునీరు, గ్రామాలకు తాగునీరు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతలపై కూటమి కుట్రలు


కార్యకర్తలతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి సుందర్‌కుమార్

ఉండి: నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీని అణచివేయాలని అధికారం చేపట్టిన నాటి నుంచి కూటమి ప్రజా ప్రతినిధులు, నాయకులు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై కుట్రలు పన్నుతున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి జి.సుందర్‌కుమార్ అన్నారు. గత రెండు రోజుల క్రితం ఉండి మండలం కలిగొట్ల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను అక్రమ కేసుల్లో ఇరికించి పోలీస్‌స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారు. ఉదయం స్టేషన్‌కు పిలిచి రాత్రి వరకు ఉంచి మళ్లీ ఉదయం స్టేషన్‌కు పిలుస్తూ పోలీసుల సహకారంతో కూటమి నాయకులు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. దీనిపై మంగళవారం వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి, న్యాయవాది జి.సుందర్ కుమార్ ఉండి పోలీస్‌స్టేషన్ వద్ద అక్రమ కేసుల్లో ఇరికించిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను కలిసి ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని కూటమి నాయకుల కుట్రలను నియోజకవర్గ ఇన్‌చార్జి పీవీఎల్ నర్సింహరాజు, వైఎస్సార్‌సీపీ అండతో ఎదురిద్దామని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు ,ప్రజా ప్రతినిధులు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను అక్రమ కేసులు బనాయించి భయపెట్టాలని ఎంత ప్రయత్నించినా లాభం లేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోసం, వైఎస్సార్‌సీపీ విజయం కోసం ఎన్నికష్టాలు వచ్చినా ఎదుర్కొంటామన్నారు. ప్రజలకు మంచి చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు తలచుకుంటు న్నారని ఇది గమనించిన కూటమి నాయకులు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీని అంతం చేయా లని అధికారం చేపట్టిన నాటి నుంచి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రజలు తమ మనోధైర్యా న్ని కోల్పోవద్దని త్వరలోనే మన ప్రభుత్వం రాబోతుందని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాటలు గుర్తుంచుకోవాలని సూచించారు. చేసిన మంచి ఎక్కడికీ పోదని నమ్మే జగనన్నకు అండగా ఉంటా మని అక్రమ కేసులే కాదు ఇంకేం చేసినా వైఎస్సార్‌సీపీ అభిమాని మారడని కూటమి నాయకులు గుర్తుంచుకోవాలని సుందర్‌కుమార్ తెలిపారు.

ఘనంగా చెన్నకేశవుని గ్రామోత్సవం


చెన్నకేశవుని గ్రామోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

ఉండి: రాజులపేటలో వేంచేసియున్న పార్వతీ సమేత చెన్నమల్లేశ్వరస్వామి మహాశివరాత్రి, కల్యాణ మహోత్సవాల సందర్భంగా రెండో రోజు స్వామి వారికి గ్రామోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. కోలాట భజనలు, బాణసంచాలతో కల్యాణ మూర్తులను నదీ వాహనంపై ఉత్సవ మూర్తులను రథంపై ఊరేగించారు. ఈ సందర్భంగా నంది వాహనానికి జిల్లా సర్పంచ్‌ల ఛాంబర్ మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ చిక్కాల సత్య జగదీష్ ప్రసాద్ నంది వాహనానికి అలంకరణ చేయించగా, కోలాట భజన మండలికి దాత, ఏఎంసీ మాజీ చైర్మన్ సాగిరాజు సాంబరాజు సహకారమందించారు. అలాగే గ్రామోత్సవంలో ప్రసాదం,కళాకారులకు అన్నదాన కార్యక్రమాన్ని పాకలపాటి రామరాజు సమకూర్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, కార్య నిర్వహణాధికారి సాగి శ్రీనివాస రంగరాజు,సన్నిధిరాజు చలపతిరావు,ప్రధాన అర్చకులు సన్నిధిరాజు వెంకటశేషగిరిరావు పాల్గొన్నారు.

ఘనంగా రుద్రయాగం


కొత్తపూసలమర్రులో రుద్రయాగంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ సర్పంచ్ చంద్రరాజు దంపతులు

భీమవరం అర్బన్: మండలంలోని కొత్తపూసలమర్రు గ్రామంలో కోదండ రామాలయం వద్ద మూడు రెండు రోజుల పాటు జరిగిన శ్రీశ్రీశ్రీ చండి సహిత రుద్రయాగ మహోత్సవం మంగళవారంతో ముగిశాయి. మామిళ్ల పల్లి మృత్యుంజయ ప్రసాద్ శివచార్య ఆధ్వర్యంలో వేద పండిపతులు హోమాలు, చండి యాగం, రుద్రయాగం, తదితర పత్యేక పూజలతో ఆలయ ప్రాంగణ మార్మోగిపోయింది. మాజీ సర్పంచ్ బస్వాని చంద్రరాజు దంపతులు కలశ పూజ, పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని రుద్రయాగ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం వివిధ వంటకాలతో సుమారు 4 వేల మందికి పైగా అఖండ అన్నసమారాధన నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను బస్వాని గోవింద్ (కంపెనీ గోవింద్), బొమ్మిడి వీర్రాజు, తిరుమాని కామేశ్వరరావు, కొల్లాటి రామకృష్ణ పర్యవేక్షించారు.

రాష్ట్రస్థాయి ఉగాది కవితల పోటీలు

పెనుగొండ: ఉగాది సందర్భంగా చివటం సంగీత సాహిత్య కళావేదిక ద్వారా రాష్ట్రస్థాయి కవితల పోటీలునిర్వహిస్తున్నట్లు ప్రముఖ రచయిత్రి గుండాల గీతామహాలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు, రెండు ప్రత్యేక బహుమతులు అందిస్తామన్నారు. న్నారు. రచయితలకు నచ్చిన ఏదైనా సామాజిక అంశం తెల్ల కాగితం పై 25 లైన్లు మించకుండా రాసి, విడిగా హామీ పత్రంతో పాటు అడ్రస్సు ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రాసి పంపాలన్నారు. కవితలు వచ్చేనెల 25 లోపు పోస్ట్ ద్వారా చివటం సుబ్బారావు, జేపీఎల్ నగర్ పెనుగొండ అడ్రస్‌కు పంపాలని కోరారు.

ప్రభుత్వ ఆస్తులను సంరక్షించాలి

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రభుత్వ భూములు, ఆస్తులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై ఉందని సీసీఎల్‌ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి తెలిపారు. అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో జయలక్ష్మి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హాజరయ్యారు. ప్రభుత్వ భూములన్నింటిని పూర్తిస్థాయిలో గుర్తించడానికి రీ సర్వే చేయాలని జయలక్ష్మి ఆదేశించారు. రీ సర్వే చేస్తున్న సిబ్బంది సకాలంలో హాజరయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అందరికీ గృహాలు కార్యక్రమాన్ని కలెక్టర్లు సమర్థంగా చేపట్టాలని ఆమె సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై నమోదయ్యే అర్జీలను పునఃపరిశీలన చేయాలన్నారు. భూముల రీ సర్వే, తదితర రెవెన్యూ అంశాలపై కలెక్టర్లతో ఆమె చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

ఉండి: బంధువుల ఇంటికి వచ్చిన యువతి అదృశ్యం కావడంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణాజిల్లా కృత్తివెన్ను మండలం మట్లాండ గ్రామానికి చెందిన గాదే శ్రీనివాసరావు కుమార్తె గాదే దివ్య (22) ఈ మధ్యనే ఉండిలోని మేనమామ వరప్రసాద్ ఇంటింకి వచ్చింది. ఈ నెల 23వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లింది. మళ్లీ తిరిగి రాకపోవడంతో బంధువులు, స్నేహితులు, తెలిసిన వారి వద్ద వెదకినా ఆచూకీ లభించలేదు. దీంతో యువతి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై ఎండీ నసీరుల్లా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేటి నుంచి చెడుగుడు పోటీలు


చెడుగుడు పోటీలకు ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

వీరవాసరం: మహాశివరాత్రి సందర్భంగా రాయకుదురు శివారు జగన్నాథరావు పురంలో రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు ఈనెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని మ్యాచ్ రిఫరీ బాజీంకి గంగా మహేష్ మంగళవారం తెలిపారు. మొదటి బహుమతి రూ.25వేలు, రెండవ బహుమతి రూ.20వేలు, మూడో బహుమతి రూ.18 వేలు, నాలుగవ బహుమతి రూ.15 వేలు, ఐదోవ బహుమతి రూ.12 వేలు, ఆరోవ బహుమతి రూ.10వేలుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఆటలో నైపుణ్యం చూపిన వారికి ప్రత్యేక బహుమతిగా గోల్డ్ మెడల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉదయ్‌మాధవ్‌కు సత్కారం


డాక్టర్ ఉదయ్‌మాధవ్‌ను సత్కరిస్తున్న మార్నింగ్ కాఫీక్లబ్ నాయకులు

భీమవరం: ఉభయగోదావరి జిల్లాల్లో అత్యధికంగా మోకాలు, తుంటి మార్పిడి ఆపరేషన్ చేసిన భీమవరం పట్టణానికి చెందిన ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కారుమూరి ఉదయ్‌మాధవ్‌ను భీమవరంలో మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మార్నింగ్ కాఫీ క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, కో-కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్య వృత్తిని చేపట్టిన అనతికాలంలోనే 4 వేలకు పైగా మోకాలు, తుంటి మార్పిడి ఆపరేషన్స్‌లు విజయవంతంగా పూర్తి చేయడం భీమవరం పట్టణానికే గర్వకారణమన్నారు. ఉదయ్ మాధవ్ మాట్లాడుతూ 15 ఏళ్ల క్రితం భీమవరం హాస్పిటల్స్‌లో వైద్యునిగా చేరి 4 వేలకుపైగా ఆపరేషన్స్‌లు విజయవంతంగా చేయగలిగానన్నారు. క్లబ్ పీఆర్వో భట్టిప్రోలు శ్రీనివాసరావు, కారుమూరి సత్యనారాయణమూర్తి, మానేపల్లి వెంకన్నబాబు, కోట్ల నాని, బొడ్డు వాసు, బొండా హనుమంతరావు, కంచర్ల భాస్కరరావు గుప్త, పులవర్తి రామకృష్ణ, గుండు సుమూర్తి, తటవర్తి బధరీ, కురిశెట్టి సతీష్, కురుశెట్టి శ్రీనివాసఅప్పారావు పాల్గొన్నారు.

కరెంటు బిల్లులు కాజేసిన ప్రబుద్ధులు

ఆకివీడు: కంచె చేను మేసినట్లు విద్యుత్ శాఖలోని లైన్‌మెన్, జూనియర్ లైన్‌మెన్లు వినియోగదారుల వద్ద బిల్లులు వసూలు చేసి కాజేసిన వైనం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో చోటు చేసుకుంది. పట్టణ ఏఈ ప్రదీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆకివీడు ఎస్సై హనుమంతు నాగరాజు మంగళవారం కేసు నమోదు చేశారు. కేసు వివరాలు పరిశీలిస్తే విద్యుత్ వినియోగదారుల వద్ద సుమారు రూ.1,99,653 బిల్లు వసూలు చేసి సొమ్ము విద్యుత్‌శాఖకు చెల్లించకుండా కాజేశారని ప్రదీప్ తెలిపారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఆకివీడు: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని సీఐటీయూ పట్టణ అధ్యక్షులు పెంకి అప్పారావు పిలుపునిచ్చారు. స్థానిక వెలంపేటలోని పలు వీధుల్లో, పట్టణంలోని పలు ప్రాంతాల్లో పట్టభద్రుల ఓటర్లను మంగళవారం ఆయన కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేధావుల సభలకు మేధావులనే ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. పెద్దల సభలో ఆయన పెద్దరికంగా ఉంటాడని అన్ని వర్గాల సమస్యలను ఆకళింపు చేసుకున్న ఆయన పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ నాయకులు గేదల ధనుష్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ అభివృద్ధికి కృషి చేస్తా

వీరవాసరం: మండలంలోని వీరవాసరం పీహెచ్‌సీలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఎంపీపీ వీరవెల్లి దుర్గా భవాని అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాభవానీ మాట్లాడుతూ ఆసుపత్రి పురోభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సర్పంచ్ చికిలే మంగతాయారు, శాంతిప్రియ పాల్గొన్నారు.

మార్కండేయుని కల్యాణం

ఆకివీడు: మహా శివరాత్రి సందర్భంగా స్థానిక రాజరాజేశ్వరి సమేత మార్కండేయేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం స్వామి వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా స్వామి వార్లకు అభిషేకాలు నిర్వహించేందుకు ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు.

ముగిసిన జోనల్ క్రీడలు

ఆకివీడు: ఉత్సాహంగా, ఉల్లాసంగా విద్యార్థులు జోనల్ క్రీడల్లో పాల్గొన్నారని మండల విద్యాశాఖ అధికారి-2 సీతారామయ్య చెప్పారు. మండలంలోని సిద్ధాపురం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జోనల్ క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా వారి మానసికోల్లాసం పెరుగుతుందన్నారు. గేమ్స్‌లో సిద్ధాపురం జెడ్పీ స్కూల్ విన్నర్‌గా నిలిచారు.

మహా శివరాత్రి మహోత్సవం శుభాకాంక్షలు... శ్రీసోమేశ్వర జనార్ధన స్వామి వారి దేవస్థానం (పంచారామం), గునుపూడి

శివరాత్రికి సర్వం సిద్ధం


ప్రత్యేక అలంకరణలో ఉమాసోమేశ్వరస్వామి


విద్యుత్ దీపాలంకరణలో పంచారామక్షేత్రం

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం పంచారామక్షేత్రం ఉమాసోమేశ్వరజనార్ధన స్వామి వారి దేవస్థానంలో శివరాత్రి శోభ సంతరించుకుంది. బుధవారం శివరాత్రి సందర్భంగా పంచారామక్షేత్రంలో సర్వ సిద్ధం చేశారు. శివరాత్రి రోజు భారీగా భక్తులు తరలిరాన్ను నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. దేవస్థానం లోపల క్యూలైన్లు ఏర్పాటు చేశారు.

విద్యుత్ కాంతుల్లో పంచరామం:
శివరాత్రి మహోత్సవాల సందర్భంగా పంచారామక్షేత్రం విద్యుత్ దీపాలంకరణ కాంతుల్లో శోభాయమానంగా వెలుగుతుంది. దేవస్థానం గోపురం, ఆలయంలో లోపల బయట విద్యుత్ దీపాలంకరణలు, సెట్టింగ్స్ కన్నుల పండగ ఉన్నాయి.

శివాలయాల్లో స్వామివార్ల కల్యాణం


స్వామివార్ల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

వీరవాసరం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా ఉన్న శివాలయాల్లో మంగళవారం రాత్రి స్వామి వారి కల్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. వీరవాసంలో వీరేశ్వరవిశ్వేశ్వర స్వామి ఆలయంలోను, రాయకుదురులోని ఉమామూడేశ్వర స్వామి ఆలయంలోనూ, కొణితివాడ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో, నవుడూరు తోలేరు రుద్రేశ్వరస్వామి ఆలయంలోనూ, నవుడూరు, అండలూరు, మడుగు పోలవరం, మత్స్యపురిపాలెం, పెర్కిపాలెం మత్స్యపురి గ్రామాల్లోని శివాలయాల్లో వార్షిక కల్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో అడ్డాల వెంకటేశ్వరరావు, కడలి శ్రీనివాసరావు దంపతులు అడ్డాల శ్రీరామ్ చంద్రమూర్తి, దాసరి మాణిక్యాలరావు, మండే శ్రీనివాసు, శంకరమంచి రఘురాం శర్మ తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రి శుభాకాంక్షలు
తేజ హోమ్‌కేర్ సర్వీస్
డోర్.నెం.10-8-7, ఆనంద్ రెసిడెన్సీ ఎదురుగా, భీమవరం -534 203, ప.గో.జిల్లా
బెడ్‌మీద ఉన్న పేషంట్లను, వయసు గల వారికి అన్ని పనులు సేవా భావంతో పనిచేయుటకు మా వద్ద ఆడ, మగ, సీనియర్ వర్కర్స్ కలరు. మా వర్కర్స్ మీ ఇంటి వద్దే ఉండి సేవ చేయుదురు. (ఇంటి పని, వంట పనికి వర్కర్స్ కలరు)
వి.శ్రీను. 99630 24070. 94945 98444

మహాశివరాత్రి శుభాకాంక్షలు
మోడరన్ డెంటల్ క్లినిక్
సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పటల్
డా॥ నాచు దుర్గాప్రసాద్ B.D.S., (OSMANIA) MRSH.,
నోరు మరియు దంత వైద్యనిపుణులు
డా॥ నాచు లక్ష్మి మనోజ్ఞ B.D.S., M.D.S. Orthodontics and Dentofacial Orthopaedics
ఎత్తు పళ్ళు, వంకర పళ్ళు సరిచేయు నిపుణులు
ఆదివారం బజార్, భీమవరం, సెల్ : 97054 33336

శ్రీస్వామి వారి భక్తులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మహా శివరాత్రి శుభాకాంక్షలు
రాయసం దంత వైద్యశాల
Dr. R.N.V లక్ష్మి B.D.S
Dr. R.S.S శ్రీ హేమంత్ M.D.S
శ్రీ రాంపురం, భీమవరం - 534202

మహా శివరాత్రి శుభాకాంక్షలు
SNJ శ్రీ నాగేశ్వర జ్యూయలరీ
గోల్డ్, సిల్వర్, స్టోన్స్ & డైమాండ్ మర్చంట్స్
916
మెయిన్‌రోడ్, భీమవరం, సెల్: 98852 52120

మహాశివరాత్రి కల్యాణ మహోత్సవములు
(24-02-2025 నుండి 28-02-2025 శుక్రవారం వరకు)
ది.27-02-25 గురువారం రథోత్సవం
తోట శ్రీనివాసరావు
కార్యానిర్వహణాధికారి సెల్ :99084 19257

మహా శివరాత్రి శుభాకాంక్షలు.
అనాకోడేరు గ్రామ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు.
అల్లూరి రవికుమార్‌రాజు
మాజీ ఉపసర్పంచ్ అనాకోడేరు

మహా శివరాత్రి శుభాకాంక్షలు.
P.S.S. వరహాలరాజు
యండగండి,ఉండి మండలం, సెల్ : 96663 47547

మహా శివరాత్రి శుభాకాంక్షలు
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సకల భక్తజనావళికి స్వామి వారి ఆశీస్సులు కలగాలని మనసారా కోరుకుంటూ...
స్కాట్లాండ్ సెక్యూరిటీ సర్వీసెస్
ప్రొ॥ డి.శ్రీనివాసరాజు
భీమవరం, సెల్ : 98667 12555

మహా శివరాత్రి శుభాకాంక్షలతో..
భీమవరం గునుపూడి శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంకు విచ్చేయు భక్తులకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ
సాక్షి అభిమాని

K. Balaramakrishnam Raju M.D
9397 11111 6
Cell: 7654 222 333, Off : 94939 96939
BRK INDUSTRIES
Vissakoderu, Pipelines Road, near Vendra Railway Gate, Bhimavaram

మహా శివరాత్రి శుభాకాంక్షలు
శ్రీ సాయి ఆయుర్వేద హాస్పటల్
Redg. No. 4754
ఉండి రోడ్, Opp: అజంతా క్యాంటీన్, MRF టైర్స్ షోరూమ్ ప్రక్కన గల, కోపల్లె వారి సత్రం, షాపు నెం:27, భీమవరం

అశ్విని కుమార్ చెస్ట్ హాస్పటల్
ఆనంద బ్లడ్ బ్యాంక్ ఎదురుగా, జె.పి.రోడ్, భీమవరం సెల్ : 88853 11677
డా॥ ఎ.అశ్విని కుమార్, M.B.B.S, M.D., (Chest)
కరోనా (Covid) • ILA • OSA

శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానం
శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల కళ్యాణ మహోత్సవములు సందర్భంగా భక్తులకు, దాతలకు మరియు గ్రామస్థులకు స్వాగతం.. సుస్వాగతం...
ది.24-02-2025 నుండి ది.28-02-2025 వరకు
004612010001074 IFSC Code:UBIN0800465